క్లుప్తంగా

నేడు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావులతో కలిసి ప్రారంభించనున్నట్లు డివిజన్ అధ్యక్షుడు సి.హెచ్. ప్రభాకర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్ 1లో నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి పార్క్, పవర్‌నగర్ శ్రీ అబ్దుల్ కలామ్ పార్కులను ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అనుబంధ, బస్తీ కమిటీ సభ్యులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

శుభాకాంక్షలు...



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రకాష్‌నగర్ బస్తీ వాసులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం ప్రకాష్‌నగర్‌కు చెందిన బస్తీ వాసులు ఎమ్మెల్యే ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరావు, కృష్ణ, మందుల సత్యనారాయణ, చేగూరి మహేందర్, నారాన్ రాజు, పి. కృష్ణ, జానీ, శివ, దుర్గ రాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి



ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డిని అభినందిస్తున్న జేఏసీ నేతలు

బాలానగర్: జేఎన్‌టీయూ హైదరాబాద్ నూతన ప్రిన్సిపాల్‌గా మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర నేతలు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రంజిత్ కుమార్ మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా విజయ్‌కుమార్ రెడ్డి నియమితులు కావడం సంతోషకరమన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ఈసెట్ కన్వీనర్‌గా, ఎంసెట్ కో-కన్వీనర్‌గా, పీజీ-సెట్ కన్వీనర్‌గా, యూనివర్సిటీ అధికారుల మన్ననలు పొంది ఈ స్థాయికి రావటం గర్వకారణమన్నారు. ప్రిన్సిపాల్‌గా ఇంజినీరింగ్ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరి ప్రణయ్ భాస్కర్, యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం వేగవంతం చేయండి



పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు

మూసాపేట: బాలాజీనగర్‌లో ఫ్రీడమ్ ఆయిల్ వారిచే అభివృద్ధి చేస్తున్న ఫ్రీడమ్ పార్కు పనులను డీఈ ఆనంద్‌తో కలిసి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు శనివారం పరిశీలించారు. అనంతరం రాఘవేంద్ర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలు పనులను పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్,కై లా, సుభాష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, జశ్వంత్, సుశీల్, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

కళాసిల్క్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

భాగ్యనగర్‌కాలనీ: నిజాంపేట్ రోడ్డులోని కొలను నారాయణ రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో కళాసిల్క్ హ్యాండ్లూమ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో దేశంలోని అన్ని రకాల చేనేత కళాకారులతో నేయబడిన కాటన్ చీరలు, చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంచామని నిర్వాహకులు వినోద్ తెలిపారు. చేనేత వస్త్రదారులకు అండగా నిలవడానికి ఇటువంటి ఎగ్జిబిషన్లు ఉపయోగపడుతున్నాయన్నారు. ఎగ్జిబిషన్ ద్వారా కొనుగోలుదారులకు నాణ్యమైన గృహోపకరణాలు, వస్తువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

• ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఫతేనగర్ డివిజన్‌లోని సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మోతీనగర్: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి మూసాపేట డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరిష్కరించని రామారావునగర్ నాలా సమస్యను మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 32 కోట్లతో రిటర్నింగ్ వాల్‌తో పాటు నాలాకు గోడ నిర్మించి శాశ్వతంగా పరిష్కరించినట్లు తెలిపారు. గతంలో వర్షం పడితే ఇళ్లలోకి నీరు చేరేవని ప్రస్తుతం ఎంత వర్షం పడినా ఎవరికీ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఓల్డ్ బోయినపల్లి, ఫతేనగర్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ పనులకు రూ. 2 కోట్లతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనంతరం 21వ రోజు పాదయాత్ర కొనసాగించారు. పాదయాత్రలో సమస్యలను పరిష్కరించినందుకు ప్రజలు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతున్నారని, అబద్ధాలతో పబ్బం గడుపుకునే కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పేదలను ఆదుకునేందుకే సంక్షేమ పథకాలు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో అన్ని డివిజన్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఫతేనగర్ డివిజన్‌లో రూ. 2.30 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కుతాడి రాములు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, సుదర్శన్‌రెడ్డి, బాలకృష్ణ, విజయ్, శ్రీను, అఫ్జల్, శంకర్ గౌడ్, ఉమారాణి, జ్యోతి గౌడ్, ఉమావతి గౌడ్; పుష్లి బేగం, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట డివిజన్‌లో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు



చిన్నారితో..



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



ఆల్విన్‌కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్, విజయనగర్‌కాలనీ, నవోదయ కాలనీ, దత్తాత్రేకాలనీ, వెంకటపాపయ్యనగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకుంటున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శనివారం ఆయన ఆయా కాలనీల్లో రూ. 59 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైపులైను నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ప్రతి డివిజన్‌కు ఒక కిలోమీటర్ చొప్పున భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతంలో ముందుగా పైపులైన్ నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ఝాన్సీ, ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు. స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తా



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పాదయాత్ర చేశారు. డివిజన్ పరిధిలోని తులసినగర్, భూదేవి హిల్స్, వాంబే కాలనీల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానికులతో కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. భూదేవి హిల్స్, వాంబే కాలనీలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. మంజీరా వాటర్, డ్రైనేజీ లైన్లు, సీసీ రోడ్లతో కాలనీలను అభివృద్ధి చేశామన్నారు. కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో పాటు డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, నాయకులు రాజేష్ చంద్ర, గుడ్ల శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ, శంకర్‌రావు, ప్రేమ్‌కుమార్, శిరీష, మధులత, రాజ్యలక్ష్మీ, రేణుక, స్వరూపా, సురేఖ, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం



మాట్లాడుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలను చైతన్యం చేయాలని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిదిలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీల్లో ప్రభుత్వం చేపడున్న అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు చేసుకోవడానికి బీఎల్‌ఓలు ఉంటారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, శివ, రాజు, మహేందర్, నాగరాజు, సురేష్, వెంకటేష్, రమణరెడ్డి, విశ్వనాథ రాజు, ప్రేమకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డ్ బోయిన్‌పల్లి: నియోజకవర్గ ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని వారి కోసం నిరంతరం శ్రమిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. వారికి ఏ ఇబ్బంది వచ్చిన వారి పెద్ద కొడుకులా ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు. శనివారం డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా గంగపుత్ర సంఘం వద్ద ఉన్న భవానీ మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారి ఇంటికి పెద్ద కొడుకులా పని చేస్తున్నానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో సంక్షేమ ఫలాలను వారికి అందిస్తూ వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, లలితా, ఉదయరాణి, సరోజా, సంతోషి, కమల, పార్వతమ్మ, మన్నె ఉదయ్‌యాదవ్, మట్టి శ్రీను, భిక్షపతి, పెంటయ్య, యాదగిరి, జాంగీర్, జెకె బాయి, సతీం, గణేష్‌చారి, పోచయ్య, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీవాదం నేటి అవసరం

బాలీవుడ్ నటి, రచయిత్రి కల్కి కోచ్లిన్

లక్డీకాపూల్: 'ఫెమినిజం అనేది చాలా తప్పు గా అర్థం చేసుకున్న పదం. చాలా సరళంగా..స్త్రీవాదం అంటే సరిపోతుంది. అందరికి సమా న హక్కులు, అవకాశాలు ఇవ్వాలనేదే స్త్రీవా దం. ఇది నేటి అవసరం కూడా' అని భారతీయ సంతతికి చెందిన బాలీవుడ్ నటి కల్కి కోచ్లిన్ అన్నారు. పితృస్వామ్య సమాజంలో జీవిస్తున్నందున స్త్రీవాదం అనేది మన సమాజానికి అవసరమన్నారు.శనివారం బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'నిజమైన స్త్రీత్వం' అనే అంశంపై ఆమె మాట్లాడారు. పురుషులంద రూ స్త్రీలకు సమానమైన గౌరవం ఇస్తే ఇబ్బందులు తలెత్తవన్నారు. దక్షిణ భారతదేశంలో జన్మించిన తాను భారతీయ వాతావరణం, ఫ్రెంచ్ కుటుంబ అనుబంధంతో పెరిగానన్నా రు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ రీతూ షా మాట్లాడుతూ స్టైల్ ఐకాన్‌గా పిలిచే కల్కి కోచ్లిన్ లింగ సమానత్వం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు.ఈఫిల్ టవర్ రూ పకల్పన, నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించిన ఫ్రెంచ్ స్ట్రక్చరల్ ఇంజనీర్ మారిస్ కోచ్లిన్ వంశస్థురాలే ఈ కల్కి క్లోచిన్ అని చెప్పారు.



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనికాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానన్నారు. డివిజన్ ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. మీ కాలనీ, బస్తీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు జానకిరాం, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.




వస్త్రధారణ అదిరింది

సంప్రదాయ వస్త్ర ధారణలో విద్యార్థినిలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలల్లో శనివారం సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జి.భాస్కర్‌రావు, కళాశాల డైరెక్టర్లు మధుసూధన్‌రావు, ఎస్.అరవింద్ రావు,కళాశాల ప్రిన్సిపాల్స్ ఏ.పద్మప్రియ, ఎన్.చంద్రశేఖర్‌నాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రచయిత్రి అనురాధకు గిడుగు పురస్కారం...



మోతీనగర్: గాయత్రీ నగర్‌కు చెందిన రచయిత్రి యలమర్తి అనురాధ 2023 గిడుగు పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం గుడివాడలోని షా గులాబ్‌చంద్ జిల్లా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాద్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమం సాహితీ అభిలాషి, జిల్లా పశు వైద్యశాఖాధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు వేసిన పునాది దినదిన ప్రవర్ధమానమై వ్యవహారిక భాష విలువను మరింత పెంచిందన్నారు. రచయిత్రి అనురాధ మాట్లాడుతూ రచయిత్రిగా ఈ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మోకా మాధవరావు, గాదె మోహన్‌బాబు, లాల్ బహదూర్ శాస్త్రి, చింతలూరి సత్యనారాయణ, కె. సుమలత, కొత్త మురళీకృష్ణ, బొగ్గరపు తిరుపతయ్య, సత్యనారాయణ, గొల్లపల్లి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన




డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని తూర్పు రామకృష్ణా నగర్, వెంకటేశ్వరనగర్ 33 బ్లాక్, వివేకానందనగర్‌లో రూ. 35 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, రోజాదేవి రంగారావులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే డివిజన్‌లో అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేశామని, పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, నాయినేని చంద్రకాంత్‌రావు, ఉద్యమకారులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాందేవ్‌రావ్ ఆసుపత్రిలో విలేకరులకు రాయితీ కార్డులు

ఆల్విన్‌కాలనీ: సమాజానికి సేవ చేసేందుకు రాందేవ్‌రావ్ ఆసుపత్రి ముందు వరుసలో ఉంటుందని ఆసుపత్రి సీఈఓ యోబు అన్నారు. రాందేవ్‌రావ్ ఆసుపత్రి 15వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జర్నలిస్టులకు ఆసుపత్రి యాజమాన్యం రాయితీ కార్డులను అందజేసింది. ఇప్పటికే ఓ విడత అందజేయగా మలి విడత కార్డులను విక్రందేవ్‌రావ్, మీరారావ్, ప్రశాంత్‌రావ్, అపర్ణ రావ్‌ల చేతుల మీదుగా అందజేశారు. మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్‌రావు, సీఈఓ యోబు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



విలేరులకు రాయితీ కార్డులను అందజేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి రావడం ఖాయమని ×బస్తీ భరోసా యాత్ర×కు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటమే అందుకు నిదర్శనమని పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్‌రావు, సత్యం శ్రీరంగం, దండుగుల యాదగిరి అన్నారు. డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ అధ్వర్యంలో చేపట్టిన ×బస్తీ భరోసా యాత్ర×లో భాగంగా శనివారం కోరమండల్ కాలనీ, సాయిక్రిష్ణకాలనీ, విట్టల్ ఎన్‌క్లేవ్, ఎస్‌బిఐ కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించిన నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ధరలను తగ్గించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని వారిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలను తమ దృష్టికి తెచ్చారని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, నాయకులు తూము వేణు, తూము సంతోష్, అస్లాం, విజయలక్ష్మీ, కిరణ్‌గౌడ్, అక్తర్, రమేష్, సతీష్, షఫీయోద్దీన్, రమేష్, కృష్ణరాజ్‌పుత్, గోవింద్‌గౌడ్, అరుణ్‌రెడ్డి, అక్తర్, ప్రసన్న, సుదాకర్‌రెడ్డి, భిక్షపతి, సయ్యద్ సలీం, శ్రీనివాస్, రాజు, అయూబ్‌ఖాన్, భారత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.